PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

మంగళవారం 03-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 181 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు

- ఇరాన్ సుప్రీం ఖమేనీ చనిపోయినా ఆగని దాడులు - ముందెన్నడూ చూడని బలంతో ప్రతిదాడులు చేస్తామన్న ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ పేరుతో ఇరాన్పై అమెరికా భీకర దాడులు
- అమెరికా, ఇజ్రాయెల్ పశ్చిమాసియాలో తగిన మూల్యం ఉద్రిక్తతలు చెల్లించుకోవాల్సి వస్తుందని నెలకొన్నాయి. ఇరు ఇరాన్ హెచ్చరికలు దేశాలపై పరస్పర దాడులు



ఇజ్రాయెల్ - అమెరికా, ఇరాన్ దాడులతోఈ దాడుల్లో ఇరాన్ ప్రసక్తే లేదన్న కొత్త సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయారు. అయినా దాడులు మాత్రం కొనసాగుతునే ఉన్నాయి. ఈ క్రమంలోనే ఇరాన్ను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. ఇంతకు ముందెన్నడూ చూడని బలంతో ప్రతిదాడులు చేస్తామని ట్రంప్ స్పష్టంచేశారు. మరోవైపు అమెరికా, ఇజ్రాయెల్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఇరాన్ హెచ్చిరించింది. ఇరాన్ ఈ రోజు చాలా గట్టిగా దాడి చేయబోతుందని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ట్రూత్లో పోస్ట్ చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా దాడికి సిద్ధమైనట్లు ఇరాన్ ఇప్పుడే ప్రకటించిందని తెలిపారు. అయితే వారు అలా చేయకపోవడమే మంచిదని అన్నారు. ఎందుకంటే వారు అలా చేస్తే ఇంతకు ముందెన్నడూ చూడని శక్తితో మనం వారిపై విరుచుకుపడతామని హెచ్చరించారు.

## అభివృద్ధికి కాంగ్రెస్ స్పీడ్ బ్రేకర్

- ఉత్తమ (బెస్ట్) పుదుచ్చేరి ఈ రాష్ట్రానికి తారక మంత్రం
- పుదుచ్చేరి కూడాప్రయోజనం చేకూర్చేలా నిధులు
- మెరుగైన రోడ్లు, నీటి సరఫరా, తీరప్రాంత మౌలిక సదుపాయాలు,పాఠశాలలు ఏర్పాటు
- పుదుచ్చేరి పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీ



పుదుచ్చేరి అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ స్పీడ్ బ్రేకర్లా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి, నేరాలు,పేదరికంతో ప్రజలు బాధపడ్డారని విమర్శించారు. ఇప్పుడు తమ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్ పుదుచ్చేరి వృద్ధికి మరింత ఊపుని స్తుందని తెలిపారు. మునుపటి కాంగ్రెస్–డీఎంకే పాలనలో పుదుచ్చేరి ప్రజలు అపారమైన కష్టాలను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పుదుచ్చేరిలో రాజకీయ అస్థిరత ఏర్పడిందని అన్నారు. అవినీతి ఆరోపణలు, నేరాలు పెరిగిపోయాయని దుయ్యబట్టారు. పేదలను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. పుదుచ్చేరి జరిగిన ఓ సభలో మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

## విదేశాంగ విధానాలు ఫెయిల్

- మోడీ సర్కారు వల్లే భారత్ భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తోంది
- ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న దాడులపై కేంద్ర ప్రభుత్వం స్పందించదెందుకు
- భారతదేశ విలువలు, సూత్రాలు, ప్రయోజనాలకు ద్రోహం చేయడమేనన్న కాంగ్రెస్



## రాజకీయాల్లో భాష మారాలి

- యువత రాజకీయాల్లోకి రావాలి
- అటల్జీకి అక్షర నిరాజనం' కవితా సంకలనం పుస్తకం ఆవిష్కరించడం సంతోషంగా ఉంది
- వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు



## టెంపుల్ టూరిజం జిల్లాగా ములుగు

- రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ముందుకు వెళుతోంది
- మల్లూరు దేవాలయాన్నీఅభివృద్ధి చేస్తాం
- సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా



ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పాటు ములుగు జిల్లాను టెంపుల్ టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లతో కలిసి హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకున్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



- నేటితరం యువత సామాజిక స్పృహతోనే రక్తదానం

ఆపదలో ఉన్న వారికి చేసే రక్తదానం ప్రాణదానంతో సమానమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నేటితరం యువత సామాజిక స్పృహతో రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## తెలుగు వారందరూ అప్రమత్తంగా ఉండాలి

- ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య తలెత్తిన తీవ్ర యుద్ధ ఉద్రిక్తతలు
- దీంతో ఇరాన్తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో యుద్ధవాతావరణం
- అవసరమైతే కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం సమన్వయం చేసుకుంటుంది ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచన
- ఇప్పటికే హైదరాబాద్ టూ అరబ్ దేశాల సర్వీసులు నిలిపివేత!



ఇరాన్ తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచించారు. యుద్ధం కొనసాగుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఆయా దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలని సూచించారు.

## ఖమ్మంలో దౌర్జన్యంగా పేదల ఇళ్లు కూల్చేశారు



నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యంగా పేదల ఇళ్లను కూల్చివేశారని తెలంగాణ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు అన్నారు. ఖమ్మం శివారు వెలుగుమట్లలోని భూదాన్ భూములను ఆయన పరిశీలించారు. భూ నిర్వాసితులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో రామచందర్రావు మాట్లాడారు.

## హైదరాబాద్లో ఒక్క ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. రాజకీయ సన్యాసం తీసుకుంటా

హైదరాబాద్లో సీఎం రేవంత్రెడ్డి ఒక్క ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణలో నడుస్తోంది ప్రజాపాలన కాదని, బుల్డోజర్ పాలన అని ఆరోపించారు. మూసీ బాధితులకు అండగా కేకే నగర్ ఫేజ్ 2 నుంచి మధుపార్క్ రిడ్జ్ వరకు మాజీ మంత్రులు వేముల ప్రశాంత్రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి తదితర నేతలతో కలిసి కేటీఆర్ 'మూసీ దండియాత్ర' నిర్వహించారు. కాంగ్రెస్ అంటే.. మోసం అని తెలిసే నగర ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.




## రాజకీయ విమర్శలు మానుకొని.. అభివృద్ధిపై దృష్టి పెట్టండి



# సంపాదకీయం

## రూపు మారుతున్న గ్రామీణ భారతం




కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇటీవల మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని రద్దు చేసి, దాని స్థానంలో వీబీ జీ రామ్ జీని తెచ్చింది. దీనిపై పెద్దఎత్తున అనుకూల, వ్యతిరేక చర్చలు సాగుతున్నాయి.

భారతదేశ గ్రామీణ సంక్షోభం అనేది వివాదం లేని అంశం. ఇది-- వ్యవసాయం, ఉపాధి, అప్పులు, వలసలు, విద్య, ఆరోగ్యం, సామాజిక అసమానతలు వంటి అనేక అంశాల కలయికతో ఏర్పడిన బహుముఖ సమస్య.భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే వెన్నెముక. ఇక్కడ చిన్న, సన్నకారు రైతులు అంటే-- రెండు హెక్టార్లలోపు భూమి ఉన్నవారే అధికం. వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కానీ, పండించిన పంటలకు కనీస మద్దతు ధర మాత్రం లభించడం లేదు. దీనికి తోడు మార్కెట్‌లో ధరల అస్థిరత, వర్షాధార వ్యవసాయం, వాతావరణ మార్పుల ప్రభావం వంటి కారణాలు రైతుల అప్పులు పెరగడానికి, ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయి. 1991 తరువాత మన దేశంలో అమలవుతున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాల నేపథ్యంలో, 2014 తరువాత వ్యవసాయ రంగంపై ప్రభుత్వ పెట్టుబడులు భారీగా తగ్గాయి. ప్రభుత్వ రుణపరపతి తగ్గుతూ వచ్చింది. ప్రైవేట్ వడ్డీ, మార్కెట్ ఆధారిత విధానాలు పెరిగాయి. రైతులు గ్లోబల్ ధరల ప్రభావానికి గురవుతున్నారు. వీటితో రైతుల అప్పులు, యువత వలస, సామాజిక అసమానతలు వంటివి చోటుచేసుకుంటున్నాయి.

ఈ కాలంలోనే భూసంబంధాలలో అనేక మార్పులు జరిగాయి. కొద్దిమంది వద్ద భూమి కేంద్రీకృతమవడం, ఎక్కువ మందికి భూమి లేకపోవడం అతిపెద్ద మార్పు. 2018--19 నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ నివేదిక ప్రకారం, గ్రామీణ ప్రాంతంలో 20శాతం ధనికుల వద్ద 76శాతానికి పైగా భూమి ఉంది. 41శాతం కుటుంబాలకు ఎటువంటి భూమీ లేదు. సెంటు భూమి కూడా లేని కుటుంబాలు దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లో 54.4 శాతం, తెలంగాణలో 42.5శాతం ఉన్నాయి. ఇదే నివేదిక ప్రకారం సామాజిక అసమానతలు కూడా బాగా పెరుగుతున్నాయి. 57.3శాతం మంది దళితులు, 32.8శాతం ఆదివాసీలు, 53.1శాతం ముస్లింలు భూమిలేని పేదలుగా ఉన్నారు. 'ఫౌండేషన్ ఫర్ అగ్రేరియన్ స్టడీస్' అనే సంస్థ సర్వే ప్రకారం, గ్రామీణ ప్రాంతంలో కేవలం 5శాతం సంపన్నులు 60శాతం సంపదను కలిగి ఉన్నారు. సీలింగ్ భూములలో కూడా నేటికీ 18 లక్షల ఎకరాల భూమి వీరి నుంచి సేకరించలేదు. అలాగే 60 లక్షల ఎకరాల బంజరు భూమి అందుబాటులో ఉన్నా, అర్హులకు పంచలేదు. 5 లక్షల ఎకరాల భూదాన భూముల పంపకం ప్రశ్నార్థకంగా మిగిలింది. అందులో 1.4 లక్షల ఎకరాలు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్నాయి. అటవీ హక్కుల చట్టం--2006కు అనుగుణంగా జూన్ 2025 నాటికి 51.2 లక్షల అర్జీలు రాగా, 25.1 లక్షలు అంటే సగం పరిష్కారం కాలేదు. వీటికి తోడు వివిధ ప్రాజెక్టుల పేరున పెద్దఎత్తున జరుగుతున్న భూసేకరణ, ల్యాండ్ పూలింగ్ ద్వారా అనేక మంది చిన్న, సన్నకారు రైతులు ఉన్న కొద్దిపాటి భూమినీ కోల్పోతున్నారు. క్రమంగా వ్యవసాయేతర కూలీలుగా మారిన వీరికి ఇస్తున్న వేతనాలు కూడా చాలా తక్కువ. 'లేబర్ బ్యూరో' జూన్ 2025 నివేదిక ప్రకారం, పురుషులకు రోజు కూలి రూ.418, మహిళలకు రూ.334 మాత్రమే ఉంది. అంటే, గ్రామీణ పేదరికం మరింతగా పెరుగుతోంది.

ఒకప్పుడు ప్రభుత్వ నియంత్రణలో ఉండే వ్యవసాయం ఇప్పుడు మార్కెట్ ఆధారితం అయింది. విత్తనాలు, ఎరువులు, యంత్రాలు వంటివి కార్పొరేట్ సంస్థల నియంత్రణలోకి వెళ్లాయి. రైతు ఉత్పత్తిదారుడు అయినా, లాభం ఎక్కువగా మధ్యవర్తులు, కంపెనీలకే వెళ్తోంది. చిన్న ఉత్పత్తిదారులు అప్పుల వల్ల భూమి కోల్పోతూ కూలీలవుతున్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో చిన్న రైతుల శ్రామిక వర్గీకరణ ఏర్పడింది. రైతు శ్రమ ద్వారా సృష్టించిన విలువలో సింహభాగాన్ని మార్కెట్, వడ్డీ వ్యాపారస్థులు, వాణిజ్య కంపెనీలు తీసుకుంటాయి. ఇది ప్రత్యక్షంగా కాకపోయినా, పరోక్ష దోపిడీ రూపం. అందువల్ల గ్రామీణ సంక్షోభం అనేది 'నయా ఉదారవాద అభివృద్ధి విధానం' సృష్టించిన అంతర్గత వైరుధ్యం. గ్రామీణ ప్రాంతంలోని ఈ విధానాల వల్ల 1997--2022 మధ్య అధికారిక లెక్కల ప్రకారమే మూడు లక్షలకు పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.ఉదారవాద విధానాల కాలంలో కార్పొరేట్ సంస్థలు వ్యవసాయ పరిశోధనలు, విత్తనాల తయారీ, ఎరువుల అమ్మకం, ఫ్యూచర్ ట్రేడింగ్ వంటి వ్యవసాయ రంగాలలో ప్రవేశించడం, ప్రభుత్వం క్రమేణా వాటన్నింటి నుంచీ వైదొలగడంతో కార్పొరేట్ వ్యవసాయ ప్రోత్సాహం, కాంట్రాక్ట్ ఫార్మింగ్ వంటివి రైతును మార్కెట్ ఆధీనంలోకి మరింతగా నెట్టాయి. 2014 తరువాత ప్రభుత్వ రంగంలో ఎరువుల తయారీ తగ్గి, దిగుమతులపై ఆధారపడడంతో ఈ సంక్షోభం మరింత పెరిగింది.2014లో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం రైతుల కష్టాలను మరింత పెంచింది. 2013 భూసేకరణ చట్టాన్ని సవరించడానికి శత విధాలా ప్రయత్నించి, అది సాధ్యం కాకపోవడంతో, అనేక విధాలుగా తూట్లు పొడుస్తోంది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల కనుగుణంగా కనీస మద్దతు ధరను ఇవ్వడానికి నిరాకరిస్తూ, మరో పక్క కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహించేలా మూడు నల్ల చట్టాలను చేసింది. రైతుల సుదీర్ఘ పోరాటంతో వాటిని వెనక్కు తీసుకుంటున్నట్లు ప్రకటించినా, ఆచరణలో అవే విధానాలను కొనసాగిస్తోంది. ఈ పోరాటం బలంగా సాగిన దేశ ఉత్తర, పశ్చిమ ప్రాంతాలలో 2024 పార్లమెంటు ఎన్నికలలో మోదీ ప్రభుత్వం భారీ మూల్యమే చెల్లించుకోవలసి వచ్చింది.శ్రామికులకు ఏ హక్కులూ లేకుండా చేసి, కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చడమే నయా ఉదారవాద ఆర్థిక విధానాల సారం. దానికనుగుణంగానే లేబర్ కోడ్‌లు, గ్రామీణ ఉపాధి హామీ రద్దు వంటివి. ఈ విధానాలు దేశాన్ని మరింత సంక్షోభంలోకి నెడతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సంక్షోభానికి పరిష్కారంగా సమాన భూ పంపిణీ, పంటలకు మద్దతు ధర హామీ, నీటిపారుదల విస్తరణ, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి, సహకార వ్యవస్థ బలోపేతం, విద్య, వైద్య రంగాలలో ప్రభుత్వ పెట్టుబడులు పెంచడం, ఉపాధి గ్యారంటీ వంటి చర్యల ద్వారా మాత్రమే నవ భారత్ నిర్మాణం సాధ్యం.

# తెలుగు వారందరూ అప్రమత్తంగా ఉండాలి

**- ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య తలెత్తిన తీవ్ర యుద్ధ ఉద్రిక్తతలు**
**- దీంతో ఇరాన్తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో యుద్ధవాతావరణం**
**- ఇప్పటికే హైదరాబాద్ టూ అరబ్ దేశాల సర్వీసులు నిలిపివేత**
**అవసరమైతే కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం సమన్వయం చేసుకుంటుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

ఇరాన్ తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచించారు. యుద్ధం కొనసాగుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఆయా దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటుందని అన్నారు. ఇరాన్ మరియు ఇతర గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తున్నదని తెలిపారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను అప్రమత్తం చేశారు. దేశాల్లో ఉన్న భారత ఎంబసీలు, కాన్సులేట్లోనూ సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. హైదరాబాద్ టూ అరబ్ దేశాల సర్వీసులు నిలిపివేత!ఆయా ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా మిడిల్ ఈస్ట్ కంట్రీస్ తీవ్ర ప్రభావం పడింది. ముఖ్యంగా ఇరాన్ భీకర దాడులకు పాల్పడుతుండటంతో అనేక దేశాలు తమ గగనతలాలను మూసివేశాయి. ఇరాన్, అమెరికా- ఇజ్రాయెల్ మధ్య తలెత్తిన తీవ్ర యుద్ధ ఉద్రిక్తతలు అంతర్జాతీయ విమానయాన రంగాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా మిడిల్ ఈస్ట్ దేశాలు తమ గగనతలాన్ని మూసివేయడంతో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. శంషాబాద్ నుంచి దోహా, అబుదాబి, జెడ్డా, సౌదీ అరేబియాలోని ఇతర ప్రధాన నగరాలకు వెళ్లాల్సిన పలు విమాన సర్వీసులు తాజాగా రద్దు అయ్యాయి. ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఎయిర్ ఇండియా ఇప్పటికే మిడిల్ ఈస్ట్ దేశాలకు తమ సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అంతర్జాతీయ గణాంకాల ప్రకారం, మొన్న శనివారం ఒక్కరోజే మిడిల్ ఈస్ట్ వ్యాప్తంగా సుమారు 900 నుండి 966 విమాన సర్వీసులు రద్దు కాగా, ఆదివారం నాడు కూడా మరో 716 నుండి 800 పైగా విమానాలు రద్దు అయ్యే అవకాశం ఉంది. భారత విమానయాన రంగంపై కూడా దీని ప్రభావం భారీగా ఉంది. దేశవ్యాప్తంగా శనివారం నాటి 410 రద్దులకు తోడు, ఆదివారం మరో 444 విమానాలు రద్దు కావచ్చని అంచనా వేస్తున్నారు. ఇందులో ప్రధానంగా ఇండిగో మరియు ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ సంస్థలకు చెందిన సర్వీసులు ఎక్కువగా ప్రభావితమయ్యాయి. ఈ సంక్షోభ పరిస్థితుల దృష్ట్యా డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ ) ప్రయాణికుల కోసం కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రయాణికులు ఎయిర్పోర్ట్కు బయలుదేరే ముందే తమ విమాన స్థితిని ఎయిర్ లైన్స్ వెబ్సైట్ లేదా యాప్ ద్వారా తప్పనిసరిగా సరిచూసుకోవాలని సూచించింది. రద్దు అయిన విమానాలకు సంబంధించి పూర్తి రీఫండ్ లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం సంబంధిత ఎయిర్ లైన్సన్ను సంప్రదించాలని కోరింది. ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరమైతే తప్ప ఈ దేశాలకు ప్రయాణాలను వాయిదా వేసుకోవడం ఉత్తమమని డీజీసీఏ స్పష్టం చేసింది.

# టెంపుల్ టూరిజం జిల్లాగా ములుగు

**- రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ముందుకు వెళుతోంది**
**- మల్లూరు దేవాలయాన్నీ అభివృద్ధి చేస్తాం**
**- సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా**

ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పాటు ములుగు జిల్లాను టెంపుల్ టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లతో కలిసి హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రేవెల్ల మహేష్, ఆలయ అర్చకులు పూర్ణకుంభం డోలు వాయిద్యాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇక్కడి మల్లూరు గుట్టలో స్వయంభుగా వెలసిన హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి కుటుంబ సమేతంగా దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. దశాబ్దాల కాలం నుంచి భక్తులు కోరిన కోరికలు తీరుస్తారనే విశ్వాసంతో స్వామి వారిని దర్శించుకున్న భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ములుగు జిల్లాలో ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రాలు నెలవై ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా మేడారం జాతరను అద్భుతంగా 200 సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా ఉండే విధంగా అభివృద్ధి చేసుకొని, మహా జాతరను విజయవంతం చేసుకోవడం జరిగిందన్నారు. గోదావరి పరివాహక ప్రాంతమైన బాసర నుండి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని వాటికి సంబంధించిన పనులు కూడా త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు. మంత్రి సీతక్క కోరిక మేరకు దేవాలయాన్ని అద్భుతంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తుందని భక్తుల మనోభావాలను అభిప్రాయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుంది వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పి సుధీర్ రామనాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈఓ మహేష్, ఆలయ రెనోవేషన్ కమిటీ చైర్మన్ యరంగారి సురేష్, శ్రీ ఉమా చంద్రశేఖర్ స్వామి ఆలయ చైర్మన్ కోలగట్ల నరేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లన్నకు మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు

**- స్వామి వారికి బోనం, మొక్కులు చెల్లించుకున్న మంత్రి**

కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా స్వామివారికి బోనం, పట్నం సమర్పించి మొక్కులు చెల్లించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. కొమురవెల్లి మల్లన్న అంటే ఒక విశ్వాసం ఉగాది వరకు జరుపుకునే కొమురవెల్లి మల్లన్న ఉత్సవాల్లో ఈరోజు మా కుటుంబ సమేతంగా మల్లన్న బోనాలు సమర్పించుకోవడం జరిగింది. మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రమంతా సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు . అభివృద్ధి కార్యక్రమాలు అవరోధాలు లేకుండా చూడాలని స్వామివారిని వేడుకున్న. ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధ్వర్యంలో కొమురవెల్లి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం.. భక్తులకు ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం... ప్రారంభానికి సిద్ధంగా 50 గదులు ఉన్నాయి.. క్యూ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతుంది, తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది, రవాణా సదుపాయాలు ఉన్నాయి.కొమురవెల్లి లో యాదాద్రి మాదిరి స్థల సేకరణ చేస్తే ధాతల సహకారంతో రూం లు నిర్మించే అవకాశం కల్పిస్తుంది.. కొమురవెల్లి మల్లన్న అంటే బడుగు బలహీన వర్గాలకు అండగా భక్తులకు ఆశీర్వాదం ఇచ్చే దేవుడిగా ప్రసిద్ధి ప్రభుత్వ తరుపున అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం.. భారత దేశ భవిష్యత్ నిర్మాణంలో తెలంగాణ నిర్మాణం ఉంటుంది.. విద్య విషయంలో రాజకీయం చేయవద్దని కోరుతున్న.. రాజకీయ పార్టీగా మీరు విద్యా కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ లో ఏమైనా పొరపాటు ఉంటే సవరిస్తూ సూచనలు చేయండి.. గత ప్రభుత్వం లో మీరు ఏదైనా కార్యక్రమం చేసినట్టయితే తెలంగాణ విద్య విధానం బాగుపడింది అంటే మీ అంశాలు స్వీకరిస్తాం. ఎవరికైనా ఇబ్బందులు ఉంటే ఆ అంశాన్ని ప్రభుత్వం అమలు చేయదు.. కానీ దురుద్దేశపూర్వకంగా అన్ని అంశాలకు విమర్శిస్తే అంటే పొరపాటు. విద్యా కమిషన్ రిపోర్ట్ లో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని చెప్పడాని నేను స్వాగతిస్తున్న. ఒక వేళ విద్యార్థి సంఘ ఎన్నికలు లేకపోతే పొన్నం ప్రభాకర్ మొదటి జనరేషన్ లో రాజకీయాల్లోకి వచ్చేదే కాదు. నాలాంటి అనేక మంది రాజకీయాల్లోకి రావాలనుకునే విద్యార్థులకు వేదిక లేక విద్యార్థి సంఘాల ఎన్నికలు లేక విద్యావంతులు రాజకీయాలు లేక ఇబ్బందులు వస్తున్నాయి.. విద్యా కమిషన్ సూచనలు రాబోయే క్యాబినెట్ లో ముఖ్యమంత్రి గారికి ఇతర మంత్రులకు వివరించి విద్యార్థి సంఘ నాయకుడిగా యూనివర్సిటీ మాదిరిగా ఎన్నికలు నిర్వహించండి. నేను ఎస్ఆర్ఆర్ కాలేజీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఎన్నికలు జరిగాయి. గతంలో విద్యార్థి సంఘాల దర్శన వల్ల ఎన్టీఆర్ హయాంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు రద్దు అయ్యాయి దానిని బూచిగా చూపెట్టి విద్యార్థి సంఘాల ఎన్నికలను రద్దు చేశారు. విద్యాలయాల సమస్యలు విద్యార్థి ఎన్నికలు జరిగినట్లయితే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కారం చేయడానికి బాగుంటుంది విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని గతంలో అనేక సార్లు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోయా. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఎన్నికలు జరిగే విధంగా వచ్చే క్యాబినెట్ లో నిర్ణయం తీసుకునేలా చర్యలు తీసుకుంటాం తెలంగాణ రాష్ట్రంలో విద్య వంతులు అయిన నూతన నాయకత్వం వస్తుంది. నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు 40 శాతం మంది కేబినెట్ మంత్రులు విద్యార్థి సంఘాల నుండి వచ్చిన వారే ఉన్నారు. విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే వారికి విశేషమైన అనుభవం ఉంటుంది.. ఆలోచన విధానం ఉంటుంది.. విద్యార్థి సంఘాల ఎన్నికల నిర్వహించాలనే అంశాన్ని బలపరుస్తున్న అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**- నేటితరం యువత సామాజిక స్పృహతోనే రక్తదానం**
**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

ఆపదలో ఉన్న వారికి చేసే రక్తదానం ప్రాణదానంతో సమానమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.సామాజిక స్పృహతో రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఆదివారం జూబ్లీహిల్స్ లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో ఎస్ఎస్ఎస్ యువ సేన ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి (మార్చి 2న)ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, అత్యవసర ఆపరేషన్ల సమయంలో రక్తం సకాలంలో అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ముఖ్యంగా తలసేమియా వంటి వ్యాధులతో బాధపడే చిన్న పిల్లలకు ప్రతి నెలా రక్తం ఎక్కించడం వారి జీవనాధారంగా మారిందన్నారు. ఇలాంటి తరుణంలో మనమిచ్చే ఒక యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను నిలబెడుతుందన్నారు. రక్తం ఇచ్చేటప్పుడు ఎవరూ కులం, మతం, ప్రాంతం చూడరని.. ఇది మనుషులందరినీ కలిపే గొప్ప మానవత్వమన్నారు. అపోహలు వీడి ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు.

# విద్యా కమిషన్‌లో అసలైన విద్యావేత్తలు ఏరి..
# సీఎం రేవంత్ రెడ్డి గారు సమాధానం చెప్పాలి

- ఎడ్యుకేషన్‌లో పీహెచ్‌డీ చేసిన ఒక్కరు కూడా లేకుండానే కొత్త విద్యా విధానం తయారు చేస్తారా
- విద్యాశాఖ మీద కనీస అవగాహన లేని వారితో కమిటీ వేసి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న సర్కార్
- గడిచిన రెండేండ్లుగా విద్యాశాఖను గాలికి వదిలేసి.. ఇప్పుడు లేని వారితో కమిటీ వేసి కాలయాపన చేస్తారా
- కమిటీ ఇంత గొప్పగా ఉంటే.. వారిచ్చిన నివేదిక ఇంకెంత గొప్పగా ఉంటుందో అర్థమవుతోంది
- తెలంగాణ విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించే నిర్ణయాలు ఆపి.. తక్షణమే విద్యావేత్తలకు ఆ బాధ్యతలు అప్పగించాలి
- రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా కమిషన్ ఇచ్చిన నివేదికపై స్పందించిన బిబిస్మాట్ (బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ)
- రేవంత్ రెడ్డి గారూ.. మీ విద్యా కమిషన్‌లో అసలైన విద్యావేత్తలు ఎక్కడ?

మేకార్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇన్చార్జ్ తాళ్ల రవీందర్ రెడ్డి మార్చి 2

తెలంగాణ విద్యా కమిషన్‌లో స్కూల్ పిల్లలకు గానీ, కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో బేసిక్ పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఎవరో చెప్పగలరా ముఖ్యమంత్రి గారు. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న ఇద్దరు ప్రొఫెసర్లు మినహా.. అసలు ఎడ్యుకేషన్‌లో పీహెచ్‌డీ చేసిన వాళ్లు కానీ, స్కూల్ సిలబస్ తయారీలో, కోర్ సైన్స్ సబ్జెక్టుల్లో పట్టున్న వాళ్లు కానీ ఈ కమిటీలో ఒక్కరైనా ఉన్నారా– ఈ కమిటీ చైర్మన్ ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, పైగా ఆయనొక ఇంజనీర్. ఆఫీసులు నడపడం వేరు.. చదువులు చెప్పడం వేరు. పరిపాలనలో అనుభవం ఉన్నంత మాత్రాన.. పిల్లల సైకాలజీ, పాఠాలు చెప్పే పద్ధతుల మీద పూర్తి అవగాహన ఉన్నట్టా. రేవంత్ రెడ్డి గారూ.. తెలంగాణ విద్యా భవిష్యత్తును మార్చేంత అర్హత, నైపుణ్యం ఈ కమిటీకి ఉందని మీరు నిజంగానే నమ్ముతున్నారా..–లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యంత కీలకమైన విద్యా కమిషన్‌లో.. విద్యావేత్తలు, అనుభవం ఉన్న టీచర్లు, పిల్లల మనస్తత్వం తెలిసిన చైల్డ్ సైకాలజిస్టులు, సబ్జెక్ట్ నిపుణులు లేకుండానే రాష్ట్రానికి ఏకంగా ఒక కొత్త విద్యా విధానాన్ని తయారు చేయొచ్చనే గొప్ప ఆలోచన.. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికే దక్కుతుంది. సిలబస్ ఎలా ఉండాలి, బోధనా పద్ధతులు ఎలా ఉండాలి అనేది గ్రౌండ్ లెవెల్లో పాఠాలు చెబుతున్న సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ కు తెలుస్తుంది కానీ..





అసలు ఆ సంబంధమే లేని అధికారులకు, వేరే రంగాల వారికి ఎలా తెలుస్తుంది విద్యావ్యవస్థ మీద కనీస అవగాహన లేకుండా, అర్హత లేని వారితో ప్రయోగాలు చేయడం అంటే.. తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమే. విద్యాశాఖను ముఖ్యమంత్రి గారు ఎంత నిర్లక్ష్యంగా గాలికి వదిలేశారో చెప్పడానికి ఈ కమిటీ ఏర్పాటే ఒక ఉదాహరణ– కొత్త విద్యా విధానం విషయంలో.. తెలంగాణలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు పారదర్శకతను కోరుకుంటున్నారు. గడిచిన రెండేండ్లుగా విద్యాశాఖను గాలికి వదిలేసి, సబ్జెక్ట్ తెలిసిన విద్యావేత్తలకు ఈ బాధ్యత అప్పగించకుండా, సంబంధం లేని వారితో కమిటీ వేసి కాలయాపన చేసి ఏం సాధించినట్లు రేవంత్ రెడ్డి గారూ– అసలు మీరు వేసిన కమిటీ ఎంత గొప్పగా ఉంటే, వారిచ్చిన నివేదిక ఇంకెంత గొప్పగా ఉంటుందో అర్థమవుతున్నది.. విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించే మీ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నాం... 1.శ్రీపతి శేఖర్ రెడ్డి గారు. బిబిస్మాట్ రాష్ట్ర అధ్యక్షులు (బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) 2.జగ్గ మల్లారెడ్డి గారు బిబిస్మాట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. 3.జె.శ్రీనివాస్ రావు గారు బి స్మాట్ రాష్ట్ర కోశాధికారి.

# హోలీ పండుగను సురక్షితంగా, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలి

- డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



మేకార్తి దినపత్రిక, మార్చ్ 02 రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ నాగరాజు

జిల్లా ప్రజలు హోలీ పండుగను ఆనందభరితంగా, సురక్షిత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.యువకులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ , స్టంట్లు చేయడం, ముగ్గురు లేదా నలుగురు ఒకే వాహనంపై ప్రయాణించడం, బైక్‌లకు సైలెన్సర్ తొలగించి నడపడం వంటి చర్యలు ప్రమాదకరమని,వీటిపై కఠినంగా వ్యవహరిస్తామన్నరు. మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, హోలీ రోజున మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులపై, వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, మహిళలను వేధించడం, గొడవలు సృష్టించడం, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.హోలీ అనంతరం స్నానాల కోసం చెరువులు, కాల్వలు, అధిక నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలు, లోతైన నీటిలోకి వెళ్లడం ప్రమాదకరమని, గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో, ఇతర మతాల వారిని గౌరవిస్తూ మతసామరస్యంతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణికి 164 దరఖాస్తుల రాక

- అర్జీలు స్వీకరించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్



మేకార్తి దినపత్రిక , మార్చి 2 సిరిసిల్ల జిల్లా స్టాపర్ నాగరాజు

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, 164 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 61, గృహ నిర్మాణ శాఖకు 25, జిల్లా పంచాయతీ కార్యాలయం, డీఆర్డీఓకు – 13 చొప్పున, సంక్షేమ శాఖకు – 09, ఉపాధి కల్పన శాఖకు – 08, ఎండీ సెస్ – 05, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ – 04 చొప్పున, ఎక్సైజు శాఖ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు – మూడు చొప్పున, పౌర సరఫరాల శాఖ, విద్యా శాఖ, వైద్య శాఖ, ఆర్ అండ్ బీకి రెండు చొప్పున, జిల్లా వ్యవసాయ శాఖ, రవాణా శాఖ, డీఎం ఆర్టీసీ సిరిసిల్ల, శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈఓ, నీటి పారుదల శాఖ, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ కార్యాలయానికి – 01 చొప్పున వచ్చాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆయా శాఖల తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి జేఏసీ చేర్యాల మండల అధ్యక్షుడిగా నితిన్ రెడ్డి

మేకార్తి దినపత్రిక మార్చి 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం నాగపురి గ్రామ నివాసుడు గొట్టం నితిన్ కుమార్ రెడ్డి ని చేర్యాల మండల అధ్యక్షుడిగా నియామకం చేసిన రెడ్డి జెఎసి జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నియామకం చేశారు ఈ సందర్భంగా నితిన్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి జేఏసీ ఏ కులానికి ఏ మతానికి వ్యతిరేకం కాదు రెడ్డి హక్కుల సాధన కొరకు మాత్రమే అన్నారు రెడ్లలో పేదలు ఉన్నారని వారికి సంక్షేమ పరంగా సహకరిస్తానని రెడ్డి కులం ఒకటే రెడ్డి సంఘం ఒకటే అని అన్నారు. నాకు సహకరించిన జాతీయ అధ్యక్షులు నవల్ల సత్యనారాయణ రెడ్డి. రాష్ట్ర అధ్యక్షుడు బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి కి, యూత్ రాష్ట్ర యువత అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి. కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి. పాకాల రాజిరెడ్డి కార్యదర్శి బట్టు భాస్కర్ రెడ్డి సిద్దిపేట జిల్లా యువత అధ్యక్షులు నరేండ్ల శ్రీనివాస్ రెడ్డి. జిల్లా అధ్యక్షులు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాలింగారెడ్డి. జిల్లా కార్యదర్శి సంది శ్రీనివాస్ రెడ్డి. ఉపాధ్యక్షులు వట్టి పెల్లి రాజిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రధానమంత్రి సంసద్ క్రీడ మహోత్సవం...

- గంభీరావుపేట మండల టీం లు వాలీబాల్ కబడ్డీ రన్నర్ గా నిలిచాయి
- అభినందించిన మండల అధ్యక్షులు కోడె రమేష్



మేకార్తి దినపత్రిక మార్చ్ 2 గంభీరావుపేట మండల రిపోర్టర్

ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం (కేలోఇండియా జీతో ఇండియా) కరీంనగర్ పార్లమెంటులోని అసెంబ్లీ వారీగా నిర్వహించిన క్రీడలలో సిరిసిల్ల నియోజకవర్గంలో నిర్వహించిన క్రీడలలో గంభీరావుపేట మండలం నుండి పాల్గొన్న వాలీబాల్ మరియు కబడ్డీ టీం లో రెండు టీం లు రన్నర్ నిలిచాయి . తదుపరి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరిగే మ్యాచ్లలో ఈ టీంలో పాల్గొంటాయి.రన్నర్ గా నిలిచిన వాలీబాల్ టీం మహేందర్ నరేందర్ లింగం భరత్ చరణ్ అర్జున్ కృష్ణ హరికృష్ణ కబడ్డీ టీం మధు నిఖిల్ మహేందర్ స్వామి అజయ్ అభినయ్ వినయ్ రన్నర విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసిన మండల అధ్యక్షులు కోడె రమేశ్ మండలం ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ కోకన్వీనర్ దేవేందర్ యాదవ్ రాజు నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా దుద్దిల్ల శ్రీపాద రావు 89వ జయంతి



మేకార్తి దిన పత్రిక,ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలను మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంతగిరి బాలపోచయ్య, పసుల వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మండలంలోని పలు ఆసుపత్రిలలో పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు శ్రీపాద రావు ధన్వవాడ గ్రామ సర్పంచ్ మొదలు అయినా రాజకీయ జీవితం మంథని నుండి శాసనసభ్యునిగ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గా ఆటు కాంగ్రెస్ పార్టీలోనూ ఇటు ప్రజాజీవితంలో మచ్చలేని రాజకీయ నాయకుడిగా పేరు సందించుకున్నారని అయనను అజాత శ్రతువు గా పిలుచుకుంటారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షులు జమాల్ ,సోషల్ మీడియా అధ్యక్షులు కాసుపాక రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వాణినికేతన్ హైస్కూల్ లో ముందస్తు హోలీ సంబరాలు



మేకార్తి దిన పత్రిక, ఇల్లంతకుంట

ఇల్లంతకుంట (సిరిసిల్ల ) ఇల్లంతకుంట : మండల కేంద్రంలోని వాణినికేతన్ హైస్కూల్లో ముందస్తు హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో సోమవారం ఒకరికొకరు రంగులు పులుముకుని అభినందనలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హోలీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే వారి జీవితాలు సప్తవర్ణ శోభితాలు అవుతాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, సంతోష్, తిరుపతి, రమేష్, రాజు, సుమంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, స్వాతి, రేణుక, జలజ, శాంత, పద్మ, రేణుక, సునీత, షమీమా లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

# నూతన ఎస్ ఐ ను కలిసిన సర్పంచ్ ఉపసర్పంచ్

మేకార్తి దినపత్రిక మార్చి 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల పోలీస్ స్టేషన్ కి నూతనంగా వచ్చిన ఎస్ ఐ అపూర్వ రెడ్డి ను వీరన్నపేట గ్రామ సర్పంచ్ ఎలికట్టే శైలజ శివశంకర్ , ఉపసర్పంచ్ బంగారిగాల్లా కిరణ్ మర్యాద పూర్వకంగా కలిశారు..శాంతి భద్రతల పరంగా వీరన్నపేట గ్రామానికి సంబంధించి పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# శ్రీవాణి స్కూల్ ముస్తాబాద్ లో ఘనంగా స్వ పరిపాలన దినోత్సవం





మే కార్తి దినపత్రిక ముస్తాబాద్ మండలం మార్చి 2

ఈరోజు ముక్తాబాద్ మండలంలోని శ్రీవాణి స్కూల్లో స్వ పరి పాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా వ్యవహరించారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యక్ష పద్ధతిలో విద్యాబోధన చేయడం జరుగుతుందిరు పిల్లలకు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయడం మా పాఠశాల ప్రత్యేకత అన్నారు ప్రతి విద్యార్థి పెద్దలపట్ల గౌరవం మర్యాదలు కలిగి ఉండాలని మంచి క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని అన్నారు ప్రతి విద్యార్థి బాగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి శ్రీకాంత్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# పక్షవాత బాధితురాలికి వికలాంగుడు వాకర్ స్టాండ్ సహాయం.

మేకార్తి దినపత్రిక మార్చి 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల పట్టణ కేంద్రం మొండిచింత కాలనీకి చెందిన నిమ్మ లచ్చవ్వ ఇటీవలే మెదడులో రక్తం గడ్డ కట్టి పక్షవాత బారినబడి ఎడమ చేయి ఎడమ కాలు పడిపోయి ఇంటి వద్ద ఫిజియోథెరపీ చికిత్స తీసుకుంటుంది.నిరుపేద కుటుంబీకులు వృద్ధురాలు లచ్చవ్వకు కొడుకులు లేక ఇద్దరు కూతుర్ల మీదనే ఆధారపడి జీవిస్తుంది.లచ్చవ్వను వాకర్ స్టాండ్ తో నడిపించాలని వైద్యులు తెలుపగా విషయాన్ని వృద్ధురాలి కుమార్తె అదే కాలానికి చెందిన తుమ్మలపల్లి అనిల్ వికలాంగుడుకి ఆదివారం తెలుపగా వెంటనే అతను తన వద్దనున్న ఒక వాకర్ స్టాండ్ ను వృద్ధురాలు ఇంటికి వెళ్లి ఆమెకు ఇచ్చి తగు జాగ్రత్తలు తెలిపి ఆయనకు తోచిన సహాయాన్ని అందించాడు.అనంతరం కుటుంబ సభ్యులు వికలాంగుడికి ధన్యవాదములు తెలిపారు.

# ప్రధాన మంత్రి సంసద్ క్రీడ మహోత్సవం 2025-26

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 02.



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ప్రేరణతో కరీంనగర్ పార్లమెంట్ మహాక్రీడోత్సవం.గౌరవనీయులు కేంద్ర హోం సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో జరుతున్నటువంటి క్రీడా మహోత్సవ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు గారితో మరియు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేష్ సహచర కార్పొరేటర్లతో పాల్గొనీ క్రీడాకారులను ప్రోత్సాహిస్తు కార్పొరేటర్ మాసం గణేష్ శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.

# ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

**- మాజీ స్పీకర్ కు నివాళి అర్పించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్**



మేకార్తి దినపత్రిక, మార్చి 02 రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ నాగరాజు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీ పాదరావు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణ బాల నర్సయ్య కి ఘన సన్మానం.



మేకార్తి దినపత్రిక మార్చి 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణ బాల నర్సయ్య ని ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు, పీహెచ్‌డీ స్కాలర్లు మరియు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. వారి సేవలను, ప్రజా సమస్యల పరిష్కారంలో చూపుతున్న చొరవను అభినందిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌డీ స్కాలర్ నిషాంత్, చిరంజీవి, ఎంఎస్ఎఫ్ విద్యార్థులు శ్రీకాంత్, ప్రశాంత్, అవినాష్, రోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.సన్మాన కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. చేర్యాల అభివృద్ధికి చైర్మన్ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమం కోసం ఇలాగే కృషి చేయాలని ఆకాంక్షించారు.

# శ్రీవాణి హైస్కూల్ సిద్దిపేటలో ఘనంగా వీడ్కోలు వేడుకలు



మేకార్తీ దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జి తాళ్ల రవీందర్ రెడ్డి మర్చి 2

సిద్దిపేట శ్రీవాణి హైస్కూల్ లో ఈ రోజు తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులుకి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది విద్యార్థులు ఫోక్ డాన్సు క్లాసిక్ డాన్స్ లతో అలరించి శ్రోతాలను ఆకట్టుకొన్నారు ఈ సందర్భంగా డైరెక్టర్ జి. శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి రిజల్ట్ తీసుకోని వచ్చి తల్లిదండ్రులకి పేరు తేవాలి అన్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లీ దండ్రులు పాల్గొన్నారు

# గూడెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



మేకార్తి దినపత్రిక మార్చ్ 2 :

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ శాశ్వత చైర్మన్ మాధవి వెంకటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఏడవ వార్షికోత్సవం ఈరోజు ప్రారంభం కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం తదనంతరం విశ్వక్సేన ఆరాధన పుణ్యా వచనం అంకురార్పణ రక్షాబంధనం ఈ కార్యక్రమాలు ఆలయ అధ్యక్షులు గంభరావుపేట బాలమల్లు రాజమణి ఆలయ అర్చకులు పరిహారం ప్రవీణాచార్య ఆధ్వర్యంలో జరుపబడుతున్నాయి ఈ కార్యక్రమం లో గూడెం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మున్సిపల్ చైర్మన్ కు సన్మానం.

మేకార్తి దినపత్రిక మార్చి 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మున్సిపల్ చైర్మెన్ గా ముస్తాల అరుణ బాల నర్సయ్య ఎన్నికైన సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి శాలువాతో సన్మానించారు . ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ చేర్యాల పట్టణం ప్రాంతము అభివృద్ధి ముందుకు సాగాలని, ముందు ముందు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరన్న పేట గ్రామ ఉపసర్పంచ్ బంగారి గల కిరణ్ పాల్గొనడం జరిగినది.

# గ్రామపంచాయతీ జనరల్ బాడీ మీటింగ్ బహిష్కరణ...

మేకార్తి దినపత్రిక మార్చి 2 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం రోజున గ్రామపంచాయతీ పాలకవర్గం జనరల్ బాడీ మీటింగ్ ను వార్డుసభ్యులు సభ్యులందరూ కలిసి బహిష్కరించడం జరిగింది. పాలకవర్గ సభ్యుల ఆమోదం లేకుండా పంచాయతీ నిధుల నుంచి రూ.14 లక్షలు రూపాయలు గ్రామపంచాయతీ కార్యదర్శి సర్పంచ్,ఉప సర్పంచ్, పాలకవర్గానికి తెలియకుండా డబ్బులు తీసారని వార్డు సభ్యులు అందరూ కలిసి బాడీ సమావేశాన్ని రద్దు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల వార్డు సభ్యుల తీర్మానం లేకుండా డబ్బులు ఎలా తీస్తారని, ఆరోపించారు, ఈ కార్యక్రమంలో రెడ్డి మల్ల రాజనర్సు ఎగదండి స్వామి,,చిలుక ప్రశాంత్, ఇరవేణి నరేష్, దేవసాని కృష్ణ, కరవారి శంకర్, ఎగదండి అర్జున్, శ్రీమతి, అక్క పెల్లి శిరీష, అక్క పెల్లి లత,గొల్ల సుశాంతిక, పాల్గొన్నారు

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

**- మాజీ స్పీకర్ కు నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

మేకార్తి దినపత్రిక. 02 మార్చి రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ నాగరాజు



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీ పాదరావు జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే,అదనపు, ఎస్పీ పూల మాల వేసి నివాళులు అర్పించారు.
ఈకార్యక్రమంలో సి.ఐ లు రవి,నాగేశ్వరరావు, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బహుమతులు అందజేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి.



మేకార్తీ దిన పత్రిక02/02/26 మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం. రిపోర్టర్ రాము

మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో కంఠారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్మారక ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంటులో 44 క్రికెట్ జట్లు పాల్గొనగా సోమవారం ఫైనల్లో నిజాంపేట, కల్వకుంట టీములు తలపడగా ఈ పోటీల్లో కల్వకుంట క్రికెట్ జట్టు మొదటి స్థానంలో నిలువగా రెండో స్థానంలో నిజాంపేట టీం నిలిచింది. ప్రీమియర్ లీగ్ బహుమతులను అందించేందుకు ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి హాజరై ప్రథమ,ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలో గెలుపు ఓటములు సహజమన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. మండలంలోని యువకులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ముందుంటామన్నారు. యువకులు ఇలాంటి క్రీడల్లో మంచిగా రాణించాలని రానున్న రోజుల్లో మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామంలో తన తల్లి పేరు మీద ఫంక్షన్ హాల్ నిర్మించుకోవడం జరిగిందని. గ్రామంలో కంఠారెడ్డి శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థంగా గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అందే కొండల్ రెడ్డి, మాణిక్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, చలిమేటి నాగరాజు రెడ్డి,శెట్టి రవీందర్, బాల్ రెడ్డి,మావురం రాజు, రంజిత్ గౌడ్, రాములు గౌడ్, సూర మల్లేష్, శ్రీకాంత్ గౌడ్, రాజు నాయక్,నగేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాపులో 190..బెల్ట్ షాపులు 250.. ఇదెక్కడి లెక్క..

- బూర్గంపాడు ఐదు వైన్ షాపుల దందా...
- కావలసిన బ్రాండ్లు వైన్ షాప్ లో కనపడవు... బెల్ట్ షాప్ లో ప్రత్యక్షం...
- షాపు తీసిన వెంటనే బెల్ట్ షాపులకి అమ్మకాలు.....
- 5 షాపులకి ఇద్దరే కీలక పాత్ర....
- గుడి బడి తేడా లేకుండా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు.....
- ఆ వేపు కన్నెత్తి చూడని ఆప్కారి అధికారులు.....
- పేరుకి వైన్ షాపు.... పక్కనే సిట్టింగ్ దందా...

మేకార్తి దినపత్రిక,

ప్రజల మనోభావాలు దెబ్బ తిన్న మాకు అవసరంలేదు గుడి అయితే ఏంటి బడైతే ఏంటి ఎక్కడైనా మా దందా సాగాల్సిందే అన్న తీరులో బెల్ట్ షాప్ దందా విచ్చలవిడిగా సాగుతుంది. అందుకు తగ్గట్టుగా పేరుకు వైన్ షాపు పక్కనే సిట్టింగ్ దందాలు నడుస్తూ ఉంది. అక్కడ ప్రభుత్వం ఇచ్చినటువంటి అన్ని రకాల బ్రాండ్లను వైన్ షాప్ కు వచ్చే ప్రతి కస్టమర్ కి ఇవ్వవలసి ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా వైన్ షాపుల దందా కొనసాగుతుంది తమ దగ్గర ఉన్నటువంటివి సేల్స్ ఎక్కువగా జరిగేటి బ్రాంచ్ ని ముందుగానే బెల్ట్ షాపులకి అమ్మకాలు చేసి ఆ తర్వాత కస్టమర్లకి ఆ బ్రాండ్ లేదని చెప్పడంతో తప్పని పరిస్థితుల్లో బెల్ట్ షాపులను ఆశ్రయించి మందుబాబులు తమ జేబులు గుల్ల చేసుకుంటూ ఉన్నారు. ఒక బీరు ఖరీదు 190 రూపాయలు ఉంటే... వైన్ షాప్ నుండి బెల్ట్ షాప్ కి వెళితే 250 నుంచి 260 రూపాయలు ముక్కు పిండి మందుబాబుల దగ్గర బెల్ట్ షాపు దందాదారులు వసూలు చేస్తూ ఉన్నారు. ఇదే రీతిలో కోటరుకు కూడా 60 రూపాయలు అధికంగా వసూలు చేస్తూ బెల్ట్ షాప్ దారులు మూడు పూవులు ఆరు కాయలుగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. బూర్గంపాడు మండలంలో ఐదు షాపులు అధికారికంగా లైసెన్సులు తీసుకుని ఇష్టానుసారకంగా బెల్ట్ షాపును ప్రోత్సహిస్తూ వారి కనుసున్నల్లో సిట్టింగులు ఏర్పాటు చేసి వైన్ షాపులు విచ్చలవిడిగా బెల్ షాపుల ద్వారా అమ్మకాలు చేస్తూ ఉన్నారనే విమర్శలు మండలంలో జోరుగా వినిపిస్తూ ఉన్నాయి. సారపాక గ్రామంలో రెండు



షాపులో ఒకే దగ్గర ఉండరాదని, టెండర్లు ప్రక్రియకు ముందు జరిగినటువంటి గ్రామసభలో తీర్మానాలు జరిగాయి అందుకు తగ్గట్టుగా గ్రామపంచాయతీ ఇప్పటివరకు చర్యలు చేపట్టలేదు. దీంతో ఇష్టానుసారంగా వారి వ్యాపార లావాదేవీలు అడ్డగోలుగా కొనసాగిస్తున్నారు. ఈటీవ ల పలువురు కస్టమర్లు తమకు కావాల్సిన బ్రాండ్లు ఎందుకు ఇవ్వడంలేదని వారితో వాగ్వాదానికి కూడా దిగడం జరిగింది. అయినా గాని దురుసుగా కస్టమర్లతో ప్రవర్తిస్తూ తన ఇష్టం వచ్చినట్లు అమ్మకాలు సాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం వైన్ షాపు దగ్గర సిట్టింగులు నిషేధం కానీ వైన్ షాపులు పక్కన వెనకాల సిట్టింగ్ ఏర్పాటు చేసి అమ్మకాలు చేస్తూ ఉండటం ఇక్కడ విశేషం. ఇవన్నీ కూడా ఆప్కారి అధికారులు క్షేత్ర సహాయ పరిశీలిస్తే తెలుస్తాయి కానీ అధికారులు మాత్రం ఆ వైపు కన్నెత్తి చూడకపోవడంతో వైన్ షాపులు బెల్ట్ షాపులు వారికి నచ్చిన విధంగా వ్యాపారాలు సాగిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఉన్నారు.

కనీసం గుడి బడి ప్రధాన రహదారి ప్రాంతాల్లో కూడా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెలుస్తూ ఉన్నాయంటే ఏ విధంగా వ్యాపారాలు లావేదే వీలు జరుగుతున్నాయో మనం అంచనా వేయవచ్చు. ఇకనైనా అధికారులు నామమాత్రపు చర్యలు తీసుకోకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రతి కస్టమర్కు తమకు కావలసిన బ్రాండ్లు వైన్ షాపులో దొరికే విధంగా గుడి బడి ప్రాంతాల్లో బెల్ట్ షాపులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు. లేనిపక్షంలో గ్రామస్తులు మహిళా లోకం ఆగ్రహిస్తే ఆందోళన చేస్తే అధికారులే దానికి బాధ్యులవుతారు

# చేర్యాల 11వ అంగన్వాడీ కేంద్రంలో పుట్టిన రోజు వేడుకలు.

మేకార్తి దినపత్రిక మార్చి 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల పట్టణం 11 అంగన్వాడీ కేంద్రంలో తమ్మడి వినయ-నాగరాజు ల కుమార్తె పుట్టినరోజు వేడుక అంగన్వాడీ టీచర్ తాటిపాముల కృష్ణవేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ అమ్మాయి అంగన్వాడి సెంటర్లో గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రీ స్కూల్ విద్యకు అంగన్వాడీలో రెండు సంవత్సరాలు హాజరై రెండు సంవత్సరాలల్లో అన్ని కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని ఉత్సాహంగా అన్ని యాక్టివిటీస్ చేస్తూ ఆ తర్వాత రెండు సంవత్సరాల క్రితం ప్రైవేట్ స్కూలుకు వెళ్లి ఈ సంవత్సరం కూడా మా అంగన్వాడి కేంద్రంలోని తన పుట్టినరోజును జరుపుకుంటానని అమ్మాయి వారి తల్లిదండ్రులు వినయ - నాగరాజు మరియు మేనత్త మామయ్యలు సుకురు నాగలక్ష్మి - రాములు అమ్మాయిని తీసుకొని వచ్చి తన 6 వ పుట్టినరోజును పిల్లల మధ్య కేక్ కట్ చేయించి స్వీట్ ఇచ్చి అలాగే మా ప్రీ స్కూల్ 25 మెంబర్స్ పిల్లల నమోదుకు వారిరువురి పిల్లలు సుకూరి రిషిక్,తమ్ముడి రేణు శ్రీ చేతుల మీదుగా పిల్లలందరికీ పలకలు డొనేట్ చేయడం జరిగింది.. అంగన్వాడి టీచర్ కృష్ణవేణి మాట్లాడుతూ ఇలా ప్రతి సంవత్సరం మా అంగన్వాడి కేంద్రాన్ని గుర్తించుకొని వారి ఇరువురి పిల్లలు మా వద్ద నేర్చుకున్న కార్యక్రమాలన్నీ గుర్తుంచుకొని మమ్మల్ని ప్రతి సంవత్సరం జ్ఞాపకం చేసుకొని ఇలా పుట్టినరోజులు వేడుకలు జరుపుకొని ఏదో ఒకటి పిల్లలకు డొనేట్ చేస్తున్నందుకు వారి ఇరువురికి అంగన్వాడీ కేంద్రం తరపున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఫిబ్రవరి నెల ఈసీసీఈ డే లో భాగంగా తల్లులతో మరియు పిల్లలతో పిల్లలు నెల అంత నేర్చుకున్నవి ఆటలు పాటలు పాడించి ఆడించడం జరిగినది.ఆ తర్వాత తల్లులు మరియు పిల్లల తో కలిసి హోలీ సంబరాలు ఘనంగా అంగన్వాడి సెంటర్లో జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెంబర్స్, తల్లులు ఆయా రాజమణి పాల్గొనడం జరిగింది.

# కొమ్మాల జాతరకు పటిష్ట భద్రత

- ప్రభ బండ్ల ప్రదేశాలను పరిశీలించిన ఈస్ట్ జోన్ డీసీపీ

మేకార్తి దినపత్రిక,

మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమ్మాలగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు, జాతర మహోత్సవాల నిర్వహణకు అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. వైభవంగా, శాంతియుతంగా జాతర సాగేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించింది. జాతరలో ప్రధాన ఆకర్షణైన ప్రభ బండ్ల ఊరేగింపును దృష్టిలో ఉంచుకుని వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్



కుమార్ ఆదివారం క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభ బండ్లను నిలిపే ప్రదేశాలను స్వయంగా తనిఖీ చేసి, పార్టీల వారీగా తగినంత దూరం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

భద్రతపై ప్రత్యేక దృష్టి వివిధ గ్రామాల నుంచి భారీగా తరలివచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. వాహనాల రాకపోకలకు ఎక్కడా అంతరాయం కలగకుండా క్రమబద్ధీకరణ చేపట్టాలని ఆదేశించారు. అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. సమన్వయంతో ముందుకు ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, జిల్లా నాయకుడు అల్లం బాలకిషోర్ రెడ్డి, గీసుకొండ సర్పంచ్ వీరగోని రాజకుమార్ డీసీపీతో కలిసి పాల్గొన్నారు. జాతర విజయవంతానికి పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. లక్షలాది భక్తులకు తాగునీరు, క్యూలైన్లు, విద్యుత్ దీపాలు వంటి మౌలిక సదుపాయాలు సమకూర్చాలని అన్ని శాఖలకు సూచనలు జారీ అయ్యాయి. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కచ్చితత్వంతో కూడిన కంటి చూపుతో రోడ్డు ప్రమాదాలకు చెక్

- అరైవ్ అలైవ్ 2026 రోడ్డు భద్రతా వారోత్సవాల్లోలి భాగంగా డ్రైవర్లకు కంటి పరీక్షలు, కళ్లద్దాల పంపిణీ జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,

మేకార్తి దినపత్రిక,

: "అరైవ్ అలైవ్ 2026" రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గత వారం రోజులుగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణపై చైతన్యం కల్పిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.ఇందులో భాగంగా బస్సులు, లారీలు, ఆటోలు నడిపే డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు నిర్వహించగా, కంటి చూపులో లోపాలు ఉన్న 140 మంది డ్రైవర్లకు ఈ రోజు (28.02.2026) జిల్లా పోలీసు కార్యాలయంలో సంగారెడ్డి సబ్-డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఎస్పీ గారి చేతులమీదుగా కళ్లద్దాలు అందజేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కచ్చితమైన కంటి చూపు ఉన్నప్పుడే ఎలాంటి పరిస్థితుల్లోనైనా సురక్షితంగా డ్రైవింగ్ చేయగలమని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని, వాహనాలను పరిమిత వేగంతో నడపాలని సూచించారు.

డిఫెన్సివ్ డ్రైవింగ్ అంటే ఎదుటి వాహనదారుల నుంచి ప్రమాదం ఎదురైన సందర్భంలో ఎలా స్పందించాలో అవగాహన కలిగి, నిర్దిష్ట లేన్‌లో, నియంత్రిత వేగంతో వాహనం నడపడం అని వివరించారు.డ్రైవర్లు తమ వాహనాల స్థితిని తరచూ తనిఖీ చేసుకోవాలని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని



హెచ్చరించారు. మద్యం మత్తులో ఏకాగ్రత కోల్పోవడం వల్ల ప్రమాదాలకు దారితీయవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిఎస్పీ సత్తయ్య గౌడ్, ఇన్స్పెక్టర్లు రామకృష్ణ రెడ్డి, రాము నాయుడు, సుమన్ కుమార్, ఎస్ఐలు రాజేష్ నాయక్, సోమేశ్వరి తదితర సబ్-డివిజన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

16

# సిద్దిపేట సురక్ష నేత్ర ప్రారంభం

మేకార్తి దినపత్రిక మార్చి 2 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సాంకేతికత మరియు పౌరుల భాగస్వామ్యంతో ప్రజా భద్రతను బలోపేతం చేసే లక్ష్యంతో, సిద్దిపేట జిల్లా పోలీసు విభాగం "సిద్దిపేట సురక్ష నేత్ర" అనే సమగ్ర సీసీటీవీఆధారిత సామాజిక భద్రతా కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. ఈ చొరవ కింద, నేరాల నివారణ, గుర్తింపు మరియు ప్రజా భద్రతను మెరుగుపరచడానికి సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామాలు, మండలాలు, వ్యాపార సంస్థలు మరియు నివాస ప్రాంతాలను పటిష్టమైన సీసీటీవీ నిఘా పరిధిలోకి తీసుకురావడం జరుగుతుంది.మొదటి దశ ప్రారంభోత్సవం మొదటి దశలో భాగంగా, ఈరోజు జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 200 కంటే ఎక్కువ సీసీటీవీ కెమెరాలను ప్రారంభించడం జరిగింది. ఈ కెమెరాలను వ్యూహాత్మకంగా ఈ క్రింది ప్రాంతాలలో ఏర్పాటు చేశారు: గ్రామ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలు ముఖ్యమైన కూడళ్లు మరియు ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతాలు మార్కెట్ ప్రాంతాలు నేరాలు జరిగే అవకాశం ఉన్న సున్నితమైన ప్రాంతాలు ఇది జిల్లా వ్యాప్త భద్రతకు నాంది. క్రమంగా అన్ని గ్రామాలు మరియు మండలాలను ఒకే నిఘా వ్యవస్థ కిందకు తీసుకురావడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం.సామాజిక భాగస్వామ్య నమూనా ప్రజా భద్రత అనేది అందరి బాధ్యత అనే సూత్రంపై "సిద్దిపేట సురక్ష నేత్ర" రూపొందించబడింది. 1. గ్రామ పంచాయతీలు మరియు మండలాలు తమ పరిధిలో సీసీటీవీ నెట్‌వర్క్‌ను విస్తరించడంలో స్వచ్ఛందంగా పాల్గొనాలి. 2. వ్యాపార సంస్థలు, దుకాణాలు, వాణిజ్య సముదాయాలు, పెట్రోల్ బంకులు మరియు కార్యాలయాల వద్ద కెమెరాలను ఏర్పాటు చేయాలి. 3. నివాసితులు నేరాల నివారణ మరియు విచారణకు సహకరించేలా, తమ ఇళ్ల వద్ద సాధారణ ప్రవేశ మార్గాల వైపు చూసేలా వ్యక్తిగత సీసీటీవీ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలీస్ విభాగం ఈ క్రింది విషయాలలో మార్గదర్శకత్వం వహిస్తుంది: 1. కెమెరాలను అమర్చాల్సిన సరైన స్థానాలు , సాంకేతిక ప్రమాణాలు
2. నిఘా వ్యవస్థల అనుసంధానం 3. నిర్వహణ మరియు డేటా భద్రతపై సూచనలు. సిద్దిపేట సురక్ష నేత్ర లక్ష్యాలు: నేరాల నివారణ: నిరంతర నిఘా నేరస్థులను భయపెడుతుంది. వేగవంతమైన విచారణ: రికార్డ్ చేయబడిన ఫుటేజీలు సాక్ష్యాల సేకరణ మరియు దర్యాప్తులో కీలకపాత్ర పోషిస్తాయి.ట్రాఫిక్ నియంత్రణ: రహదారి భద్రతా నిబంధనల ఉల్లంఘనలను పర్యవేక్షించడం.మహిళలు ఁ పిల్లల భద్రత: బహిరంగ ప్రదేశాల్లో భద్రతను పెంచడం.గ్రామ భద్రతా గ్రిడ్: కనెక్ట్ చేయబడిన మరియు సురక్షితమైన గ్రామీణ నిఘా వ్యవస్థను సృష్టించడం.భాగస్వామ్యం కోసం పిలుపు గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పెద్దలు, యువజన సంఘాలు మరియు వ్యాపార వర్గాలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని కోరుతున్నాము.సాంకేతికతతో కూడిన కమ్యూనిటీ పోలీసింగ్‌లో సిద్దిపేటను ఒక ఆదర్శ జిల్లాగా మార్చేందుకు కలిసి పని చేద్దాం అని సిపి తెలియజేశారు.సామూహిక కృషి మరియు ప్రజల సహకారంతో, "సిద్దిపేట సురక్ష నేత్ర" పోలీసింగ్ వ్యవస్థలో పారదర్శకతను మరియు ప్రజల నమ్మకాన్ని పెంచే ఒక మైలురాయిగా నిలుస్తుందని సిపి రష్మీ పెరుమాళ్ తెలిపారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల నియంత్రణపై ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం

- రాపాక విజయరాజు, దళిత జర్నలిస్ట్ ఫోరం (ఐజీఫ్) ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు.
- "ఫీజుల నియంత్రణ దిశగా ప్రభుత్వం అడుగులు.. విద్యార్థుల తల్లిదండ్రులకు ఊరట!"

మేకార్తి దినపత్రిక,

తెలంగాణ రాష్ట్రంలోని 11 వేల ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడం శు భపరిణామం. ప్రతి రెండేళ్లకు ఒకసారి కేవలం 8 శాతం మాత్రమే ఫీజు పెంచేలా నిబంధనలు తీసుకురావడం, శాస్త్రీయంగా 'బేస్ ఫీజు'ను నిర్ణయించడం వల్ల సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రులకు ఎంతో మేలు జరుగుతుంది. విద్యాశాఖ తీసుకున్న ఈ సాహసోపేతమైన నిర్ణయాన్ని డీజేఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు రాపాక విజయరాజు పూర్తిగా స్వాగతించారు. ఫీజుల నియంత్రణ కమిటీలో పారదర్శకత



ఉండాలని, ఇది క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు కావాలని వారు కోరారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణ అమల్లోకి తీసుకురావాలన్న విద్యాశాఖ సంకల్పాన్ని మేము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం. దీనివల్ల విద్య వ్యాపారం కాకుండా, సామాన్యుడికి అందుబాటులో ఉండే అవకాశం ఉంటుందన్నారు.

# మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్లా శ్రీపాద రావు జయంతి

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 02.

ఈరోజు మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుర్ధిళ్ల శ్రీపాద రావు గారి జయంతి సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాడగొండ బుచ్చి రెడ్డి రాచర్ల పద్మ కాంగ్రెస్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మాదిగ అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళి మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ అమలు.

**- ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేకల లత**

మేకార్తి దినపత్రిక,
స్థానిక ఆదర్శనగర్ కాలనీ నందు ఎస్సి రిజర్వేషన్లు వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో తమ విలువైన ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించటం జరిగింది . అమరవీరులకు ముందుగా కొవ్వొత్తులతో నివాళులర్పించడం



జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మహాజన మహిళ సమైఖ్య ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేకల లత మాట్లాడుతూ...ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో మాదిగలు 30 సంవత్సరాల తర్వాత వర్గీకరణ సాధించుకున్నారని, ఈ సాధనలో మాదిగ అమరవీరుల పాత్ర చాలా కీలకమైనదని వారు పేర్కొన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ముందుకు సాగుతామని తెలిపారు. అనంతరం ఎంఎంఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులంతా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకుడు అలవాల రాజా పెరియార్, కొమ్మగిరి వెంకటేశ్వర్లు, కోట ప్రభాకర్, కొప్పుల తిరుపతి, ఉంగుటూరు వీర రాఘవులు, ఈటె అశోక్,నగేష్, గిరిగుంట్ల రామకృష్ణ, మెడ్జర్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# కొమ్మాల గుట్టలో ఘనంగా జాతర ఏర్పాట్లు

**- భక్తుల సహకారంతో విజయవంతం చేయాలి**
**- కొత్తగట్టు రాజేందర్ పిలుపు**

మేకార్తి దినపత్రిక,
వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలంలో జరుగనున్న కొమ్మాల గుట్టపై శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతరను ఘనంగా, శాంతియుతంగా నిర్వహించి విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కొత్తగట్టు రాజేందర్ పిలుపునిచ్చారు. కొమ్మాల గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం జాతరకు వేలాది మంది భక్తులు తరలివస్తారని ఆయన తెలిపారు.



భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామస్తులు, యువత, సంఘ నాయకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. జాతర విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని రాజేందర్ సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించి, పరిసరాలను స్వచ్ఛంగా ఉంచాలని అన్నారు. సాంప్రదాయ ప్రభ బండ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీలతో కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. "గీసుగొండ జాతర మన గౌరవం. అందరం కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేద్దాం" అని కొత్తగట్టు రాజేందర్ పేర్కొన్నారు.

# ముస్లిం మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం

**-సన్మాన సభలో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

మేకార్తి దినపత్రిక,
కొత్వాల దంపతులను సన్మానించిన ముస్లిం మైనార్టీ నాయకులు ముస్లిం మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం అనీ, మైనారిటీలు ఎల్లప్పుడూ కాంగ్రెస్ కే మద్దతు తెలుపుతున్నారని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పాత పాల్వంచ 46వ డివిజన్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించిన కొత్వాల విమలాదేవి, ఆమె భర్త కొత్వాల శ్రీనివాసరావులను ఆదివారం ముస్లిం మైనార్టీ నాయకులు శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. పాత పాల్వంచ ముస్లిం (జెండాల) బజార్ లో జరిపిన సన్మానసభలో కొత్వాలమాట్లాడుతూ ముస్లిం మైనార్టీలు ఎల్లప్పుడు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటున్నారన్నారు. ముస్లింల ఆర్థికాభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్



దే అనీ అన్నారు. ముస్లింల సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జి వాసుమల్ల సుందర్ రావు, ముస్లిం మైనార్టీ పెద్దలు షేక్ ఖాజామియా, సయ్యద్ యాకుబ్, సయ్యద్ కరీం, షేక్ అజ్మత్ అలీ, షేక్ యాకుబ్ అలీ, షేక్ షాకీర్, షేక్ బల్లు, షేక్ ఖాసీం అలీ, షేక్ యాకుబ్, షేక్ నజీర్, షేక్ మదార్ సాబ్, మహ్మద్ కలీముల్లా, షేక్ బాబా మియా, సయ్యద్ వజీర్, షేక్ గుమ్ము, కాంగ్రెస్ నాయకులు మసనం శరత్, కరుకుల సతీష్, చిన్న పండు, డ్వాక్రా మహిళలు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపా క పారశాలను సందర్శించిన ప్రముఖులు

మేకార్తి దినపత్రిక,
ప్రముఖ కాంట్రాక్టర్ మరియు అశ్వరావుపేట వాస్తవ్యులు కోటగిరి సీతారామస్వామి, మన ఎం పి యూ పి ఎస్ .ఆసుపక పాఠశాలను సందర్శించారు.



పాఠశాలలోని తరగతి గదులు, పాఠశాల పరిసరాలు పరిశీలించారు. పాఠశాలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాను అని చెప్పి వెంటనే సుమారు 1000 మంది విద్యార్థులకు సరిపోయే ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను సోమవారం నాడు పాఠశాలలో ఫిట్ చేయిస్తానని హామీ ఇచ్చారు. వెంటనే ఫిట్ చేసే వ్యక్తులతో మాట్లాడి సోమవారం నాడు ఫిట్ చేయమని చెప్పారు.అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న కళావేదికను కూడా పూర్తి చేస్తానని హామీ ఇచ్చి వెంటనే మేస్త్రి తో మాట్లాడి ఒక ఎస్టిమేషన్ తీసుకుని వెళ్లారు. పది పదిహేను రోజుల్లో కళావేదికను కూడా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.మన పాఠశాలకు సుమారు లక్ష రూపాయలు విలువ చేసే పనులకు హామీ ఇచ్చి పాఠశాల అభివృద్ధికి కృషిచేసిన కోటగిరి సీతారామస్వామి కి మరియు జూపల్లి.బ్రహ్మారావు కి మరియు కోటగిరి.మోహన్ రావు కి మా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాము.

# బల్మూరు మండలం తుమ్మనపేట గ్రామంలో విలేకరుల సమావేశం

**- బాలరాజ్ మాటలను తీవ్రంగా ఖండిస్తున్న కాంగ్రెస్ నేతలు**

మేకార్తి దినపత్రిక,
నల్లమల్ల ముద్దుబిడ్డ ఐఐఐ అధ్యక్షులు గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సార్ గారి ఆదేశాల మేరకు బల్మూర్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రోడ్డుపై ధర్నా చేస్తూ కాంగ్రెస్



ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని, ఎమ్మెల్యే వంశీకృష్ణ గారిని మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి అసలు నిజానిజాలు తెలుసుకునే ప్రయత్నం చేయకుండా రాజకీయం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, ఐఐఐ కార్యదర్శి కషన్న యాదవ్, మార్కెట్ కమిటీ సభ్యులు నిరంజన్ గౌడ్, ఉపసర్పంచ్ రాజు రావు,ఉపఅధ్యక్షులు మశన్న, ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాసులు, కొండారెడ్డిపల్లి సర్పంచ్ పంబ రాధాకృష్ణ,పోలేపల్లి సర్పంచ్ పానుగంటి ఎల్లస్వామి, మహదేవ్ పూర్ సర్పంచ్ ఇమ్మడి సైదులు, గ్రామ అధ్యక్షులు జంగయ్య, యాదగిరి రావు, అనిల్ గౌడ్, మాక్సూద్,శేఖర్,లింగం, మొదలగు వారు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలను పరామర్శించిన మన్ననూరు కాంగ్రెస్ నాయకులు

**- అన్ని రకాలుగా అండగా ఉంటామని ధీమా వ్యక్తం చేసిన నాయకులు**

మేకార్తి దినపత్రిక,
ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కానీ మూవీ శంకరయ్య చెంచు అలాగే భూపాల్ ను శ్వాసకు సంబంధించిన సంబంధించిన వ్యాధితో హైదరాబాదులో



కార్పొరేట్ హాస్పిటల్ లో చికిత్స చేసుకొని గ్రామానికి వచ్చిన ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు వారి వారి ఇళ్ల వద్దకు వెళ్లి పరమశించారు ఇప్పుడు కుదుటుగానే ఉందని వారు తెలిపారు కాంగ్రెస్ కుటుంబంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన అందర్నీ తమ కుటుంబ సభ్యులు గాని చూసుకుంటామని సర్పంచ్ ఇస్లావత్ మంజుల రాజారాం అన్నారు అందరూ బాగుండాలని ఆయన కాంక్షించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీం శంభు వెంకటరమణ నీల కుమారస్వామి కొండపల్లి వెంకటయ్య బిళ్ళ కంటి రమేష్ గోపాల్ రెడ్డి రెహమాన్ హరి శ్యాంసుందర్ రెడ్డి మధు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా మేము ఉంటామని ధైర్యం తెలిపారు భగవంతుని వలన తొందరగా కోలుకోవాలని తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ అమరులకు ఘన నివాళి

మేకార్తి దినపత్రిక,
ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుంటూ సత్తుపల్లిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం కోసం అమరులైన పొన్నాల సురేంద్ర మాదిగ, దామోదర్ మాదిగ, మహేష్ మాదిగ, బారటి మాదిగ, సతీష్ మాదిగలను ప్రత్యేకంగా స్మరించారు. వారి త్యాగాలు సామాజిక న్యాయం సాధనలో చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో గొల్లమందల ముత్తారావు (ఎమ్మార్పీఎస్ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి), నల్లంటి అశోక్ (సత్తుపల్లి మండలం అధ్యక్షులు), గద్దల దేవయ్య (సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు), గోలమూడి మహేష్ మాదిగ (మండల సీనియర్ నాయకులు), కలపాల ఆశోక్ మాదిగ, దువ్వారి రమేష్ మాదిగ (మండలం ఉపాధ్యక్షులు), ఐనంపూడి ప్రభాకర్ మాదిగ (పట్టణ అధ్యక్షులు), ఇడుపులపాటి వెంకటేశ్వరరావు (ఎంఈఎఫ్ మండల నాయకులు), సాదు జానకిరాం సిద్దారం (మాజీ సర్పంచ్), తగరం మేరి మాదిగ (మహిళ మండల అధ్యక్షురాలు), వంగూరి సుగుణ (వితంతువు సంఘం మండల అధ్యక్షురాలు), నడ్డి ఆనంద్



రావు మాదిగ (మాజీ కౌన్సిలర్), గద్దల రామకృష్ణ, తడికమళ్ళ సురేష్, తడికమళ్ళ అర్జున్ రావు, సుందరమ్మ, నాగమణి, దుర్గా, సుజాత, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

**- కాశిబుగ్గ అంబేద్కర్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం**

మేకార్తి దినపత్రిక,
మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కాశిబుగ్గ పట్టణంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ సెంటర్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. ఉద్యమ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు పలికారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమం ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నమిండ్ల క్లెమెంట్ అధ్యక్షతన జరిగింది. మాదిగ అమరవీరుల సంస్కరణ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దళితరత్న కేదాశి మోహన్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, గత 32 ఏళ్లుగా ఏబిసిడీ వర్గీకరణ సాధన కోసం పోరాడిన అమరవీరుల ఆత్మబలిదానాల ఫలితమే వర్గీకరణ సాధ్యమైందన్నారు. "ఏబిసిడీ వర్గీకరణతో మన పిల్లలు చదువులో,



ఉద్యోగాల్లో, స్టడీ అడ్మిషన్లలో ముందుండాలి. ఇది అమరవీరుల కల," అని కేదాశి మోహన్ పేర్కొన్నారు. వర్గీకరణను మాదిగ అమరవీరులకు అంకితం చేస్తున్నామని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని మాదిగలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, బాధ్యులపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింత జోసెఫ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మల బిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లందులో సురేష్, జిల్లా యువసేన అధ్యక్షులు సాగర్ దుగ్గొండి, అధికార ప్రతినిధి నల్ల బాబురావు, నర్సంపేట ఇంచార్జ్ ఆకులపల్లి ఉప్పలయ్య, గీసిగొండ మండల అధ్యక్షులు బరిగల యాకూబ్, సంగెం మండల అధ్యక్షులు జంగిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో నిరసనకు దిగిన ఇంటిగ్రేడ్ హాస్టల్ విద్యార్థులు



మేకార్తి దినపత్రిక,
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాయి కుంటలో ఉన్న బీసీ ఇంటిగ్రేటెడ్ బాలుర వసతిగృహం లో సరిపడ భోజనం పెట్టడంలేదని, వార్డెన్ తమతో వంట చేయిస్తున్నారని, హాస్టల్లో అపరిశుభ్రత వల్ల అనారోగ్యానికి గురవుతున్నామని హాస్టల్ గేటు ముందు బైఠాయించిన విద్యార్థులు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాయికుంటలో ఉన్న బీసీ ఇంటిగ్రేటెడ్ బాలుర వసతి గృహంలో ఘటన.వార్డెన్ విధుల నుంచి తొలగించాలని విద్యార్థి సంఘ డిమాండ్ చేశారు

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com